

Registered No : APTEL/25/A0818

ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక



బుధవారం 28-10-2026 | పేజీలు :4 | వెల :2 | సంపుటి :02 | సంచిక :130 | www.edhikadhanijam.com | ఎడిటర్ : బాలరాజు గౌడ్

రాహుల్ గాంధీకి సుప్రీం నోటీసులు!



జర్నలిస్టు పిటిషన్‌పై సుప్రీం నోటీసులు

రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్‌కు డిమాండ్

తోపులాటలో గాయపడ్డానని ఆరోపణ

ఆసుపత్రిలో చికిత్స పొందిన గర్భిణి

సోషల్ మీడియాలో వేధింపులంటూ ఫిర్యాదు

ఢిల్లీ పోలీసులపై చర్యలు కోరిన బాధితురాలు

2 లో

ఫారం-6పై ఈసీఐకి సుప్రీం నోటీసులు!

ఈసీఐ ప్రెస్‌నోట్‌పై పిటిషనర్ల అభ్యంతరం

అనుమతి ఇవ్వలేదన్న సుప్రీంకోర్టు గత స్పష్టత

ఫారం-6లో ట్యాంపరింగ్ జరిగిందంటూ ఆరోపణలు

ఈసీఐ అఫిడవిట్‌పై పిటిషనర్ల వాదనలు

ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు

కౌంటర్ దాఖలుకు పిటిషనర్లకు గడువు

నవంబర్ 17కు తదుపరి విచారణ వాయిదా



న్యూస్ డెస్క్, 27 అక్టోబర్ (ఇది కద నిజం): ఓటరు నమోదు కోసం ఉపయోగించే ఫారం-6లో మార్పులు చేశారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఫారం-6లో మార్పులకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చినట్లు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రెస్‌నోట్ విడుదల చేయడంపై పిటిషనర్ల తరఫు న్యాయవాదులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కోర్టు అలాంటి ఉత్తర్వులేవీ ఇవ్వలేదని గతంలో స్పష్టం చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ వ్యవహారాన్ని పరిశీలిస్తామని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ విచారణ సందర్భంగా పేర్కొన్నారు. ఫారం-6లో మార్పులపై దాఖలైన పిటిషన్‌తో పాటు, ఎన్నికల సంఘం పనితీరు,

2 లో

కాంగ్రెస్ టార్గెట్ 100 సీట్లు!

కేటీఆర్, హరీశ్‌పై మహేశ్ గౌడ్ ఫైర్

నవంబర్ తర్వాత ఎన్నికలపై ఫోకస్

బీజేపీ పని అయిపోయిందంటూ వ్యాఖ్యలు

కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తుంది

బీజేపీకి రెండు ఎంపీ సీట్లే వస్తాయంటూ జోస్యం

కేసీఆర్‌పై అప్పుల విమర్శలు

సంక్షేమ పథకాలే కాంగ్రెస్‌కు బలం

2 లో

రెబల్స్ పోటీ చేస్తే చర్యలు తప్పవు

రెబల్స్‌కు చంద్రబాబు హెచ్చరిక

బీ-ఫారం ఉన్నవారికే పోటీకి అనుమతి

పార్టీ ధిక్కరిస్తే చర్యలు తప్పవు

కూటమి అభ్యర్థుల్లో సమన్వయం అవసరం

పెట్టుబడులకు మరిన్ని సంస్కరణలు

గత ప్రభుత్వంపై చంద్రబాబు విమర్శలు



2 లో

న్యూస్ డెస్క్, 27 అక్టోబర్ (ఇది కద నిజం): ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని వినూత్న మార్పులు తీసుకొచ్చి పెట్టుబడిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులందరూ సమన్వయంతో ముందుకు వెళ్లాలని, అధికారికంగా బీ-ఫారం పొందిన అభ్యర్థులు మాత్రమే పోటీ చేయాలని సూచించారు. రెబల్స్‌గా బరిలోకి దిగితే పార్టీ పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో కూటమి నేతలు మీడియాతో మాట్లాడారు.

రాష్ట్రంలో ప్రతి రంగంలోనూ, ప్రతి వర్గానికీ మేలు జరిగేలా మార్పులు తీసుకొచ్చామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

టీ కాంగ్రెస్‌కు రైల్వే షాక్.. ప్రత్యామ్నాయం రెడీ!

ఢిల్లీ సభ కోసం కాంగ్రెస్ భారీ ఏర్పాట్లు

ప్రత్యేక రైళ్ల కేటాయింపునకు రైల్వే శాఖ నిరాకరణ

కార్యకర్తల తరలింపుపై టీపీసీసీకి చిక్కులు

జనసమీకరణపై కొనసాగుతున్న ఉత్కంఠ

రైళ్లు లేకపోతే బస్సులే ప్రత్యామ్నాయం

ఇప్పటికే 100 బస్సులను సిద్ధం చేసిన కాంగ్రెస్

అక్టోబర్ 30 నుంచే ఢిల్లీకి కార్యకర్తల తరలింపు

సభను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ ప్లాన్ బి

2 లో

టోల్ ఛార్జీలపై కేంద్రం బంపర్ ఆఫర్!

టోల్ ఛార్జీలపై కేంద్రం గుడ్‌న్యూస్

నవంబర్ 1 నుంచి కొత్త రూల్స్

స్థానికులకు వార్షిక పాస్‌లు

20 కి.మీ. పరిధిలో వారికి అర్హత

ఏడాదికి రూ.1,500తో పాస్

పట్టణాల్లో రూ.3,000 ఫీజు

2 లో

తెలంగాణ సీజేగా తపబ్రత చక్రవర్తి!



న్యూస్ డెస్క్, 27 అక్టోబర్ (ఇది కద నిజం): దేశవ్యాప్తంగా ఉన్న రాష్ట్రాల హైకోర్టులకు కొత్త ప్రధాన న్యాయమూర్తుల నియామకంపై సుప్రీంకోర్టు కొలీజియం కీలక నిర్ణయం తీసుకుంది. సోమవారం సమావేశమైన కొలీజియం, నలుగురు సీనియర్ న్యాయమూర్తులకు వివిధ హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులుగా ప్రమోషన్ ఇస్తూ కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

పులివెందుల సౌండ్ రాష్ట్రమంతా రీసౌండ్!



- నామినేషన్ల అడ్డగింతపై జగన్ ఫైర్
- కౌరవుల సభలా ఏపీ రాజకీయాలు
- 40 వార్డుల్లో 20కే నామినేషన్లా?
- కాల్పులు.. కేసులపై జగన్ సంచలన ఆరోపణలు
- కార్యకర్తపై చేయి వేస్తే నాపై వేసినట్టే
- జగన్ 2.0లో వేరే లెవల్ ఉంటుంది
- నవంబర్ 1న పులివెందులలోనే ఉంటా

న్యూస్ డెస్క్, 27 అక్టోబర్ (ఇది కద నిజం): మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.. పులివెందుల ప్రజలు దమ్ము, ధైర్యంతో తనకు అండగా నిలబడ్డారని అన్నారు. తనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ రెండు చేతులు జోడించి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా పులివెందులలో చోటుచేసుకున్న పరిణామాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన, ఎన్నికల నిర్వహణ తీరు, పోలీసుల వ్యవహారశైలి, నామినేషన్ల ప్రక్రియపై పలు ప్రశ్నలు సంధించారు.

మహాభారతంలోని కౌరవులు, శకుని పాత్రలు గుర్తుకొస్తున్నాయి

ప్రస్తుత రాజకీయ పరిస్థితులను చూస్తుంటే మహాభారతంలోని కౌరవుల సభ గుర్తుకొస్తోందని జగన్ వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్న తీరును మహాభారతంలోని శకుని పాత్రతో పోల్చారు. మాయాజూదంలో ఎలాంటి వ్యూహాలు అనుసరించారో, ప్రస్తుతం కూడా అలాంటి మాయపాచికలతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. గతంలో జరిగిన పరిణామాలను చూస్తూ ఊరుకున్నట్లుగానే, ఇప్పుడు కూడా చంద్రబాబు తీరును చూస్తూ మౌనంగా ఉంటున్నారని ఆరోపించారు. ఇక, ఎన్నికల సంఘం సైతం ఈ పరిస్థితుల్లో ఏమీ చేయలేని స్థితిలో ఉందా అని జగన్ ప్రశ్నించారు. అధికారులు, పోలీసులు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సంఘం, పోలీసు శాఖలోని అధికారులు తమ బాధ్యతలను గుర్తించి ఆలోచించాలని సూచించారు.

మిగతాది 2 లో..

శంకుస్థాపన చేస్తే రాజీనామా బీజేపీ ఎమ్మెల్యే!



న్యూస్ డెస్క్, 27 అక్టోబర్ (ఇది కద నిజం): ఉత్తర తెలంగాణ సాగునీటి అవసరాలకు అత్యంత కీలకమైన తుమ్మిడిహెట్టి నీటిపారుదల ప్రాజెక్టు నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పీడ్ పెంచింది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఇటీవల మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో కీలక సమావేశం నిర్వహించింది. ముంబైలోని సహ్యాద్రి అతిథి గృహంలో జరిగిన ఈ సమావేశంలో బ్యారేజీ నిర్మాణంపై రెండు రాష్ట్రాల మధ్య సమగ్ర చర్చలు జరిగాయి. గతంలో అనుకున్న 148 మీటర్ల ఎత్తు కాకుండా 152 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మాణంపై తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు ఉంచింది.

ఈ100 వాహనాలకు కేంద్రం అనుమతి!



నిబంధనల్లో కీలక మార్పులు

సాధారణ కార్లకు వర్తించదు

ఫ్లెక్స్ ఫ్యూయల్ మోడళ్ల అభివృద్ధి

చమురు దిగుమతుల తగ్గింపుపై ఫోకస్

బీ100 బయోడీజిల్‌కు ప్రోత్సాహం

ప్రత్యామ్నాయ ఇంధనాలపై దృష్టి

ఖైదీల మాస్టర్ ప్లాన్.. జైలు నుంచి జంప్!

ఫిట్స్ డ్రామాతో పక్కా స్కెచ్

జైలు సిబ్బందిపై ఖైదీల దాడి

అర్ధరాత్రి ఘటనతో కలకలం

తేని నుంచి దిండిగల్ వరకు హై అలర్ట్

16 ప్రాంతాల్లో చెక్‌పోస్టుల ఏర్పాటు

నలుగురు ఖైదీలను పట్టుకున్న పోలీసులు

మిగిలిన 13 మంది కోసం గాలింపు



న్యూస్ డెస్క్, 27 అక్టోబర్ (ఇది కద నిజం): పక్కా వ్యూహంతో పోలీసుల కన్నుగప్పి ఏకంగా 17 మంది ఖైదీలు జైలు నుంచి పరారైన ఘటన తమిళనాడులోని తేని జిల్లా సబ్‌జైలులో చోటుచేసుకుంది. సోమవారం అర్ధరాత్రి దాటాక జరిగిన ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది.

అంతా పక్కాగా ప్లాన్..

జైలులోని ఖైదీలంతా తప్పించుకునేందుకు పక్కాగా ప్లాన్ వేశారు. రాత్రి సమయంలో ఓ ఖైదీ తనకు ఫిట్స్ వచ్చినట్లుగా నటిస్తూ గట్టిగా కేకలు వేశాడు.

Registered No : APTEL/25/A0818

ఇది కద నిజం

బుధవారం 28-10-2026

కాంగ్రెస్ టార్గెట్ 100 సీట్లు!



న్యూస్ డెస్క్, 27 అక్టోబర్ (ఇది కద నిజం): కేటీఆర్, హరీశ్ రావు భ్రమలో ఉన్నారని వారు గ్రౌండ్ రియాలిటి తెలుసుకోవడం లేదని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. మా టార్గెట్ వచ్చే ఎన్నికల్లో వంద సీట్లు సాధించడమేనని ధీమా వ్యక్తం చేశారు. అన్ని సమస్యలకు నవంబర్ లో పరిష్కారం దొరుకుతుందని, నవంబర్ అయ్యాక డైరెక్ట్ ఎన్నికలే మా టార్గెట్ అని చెప్పారు. ఇవాళ హైదరాబాద్ లో మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన ఆయన.. మా ముఖ్యమంత్రి మాకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారని.. మాకు ఉన్నంత కోఆర్డినేషన్ దేశంలో ఎక్కడా లేదన్నారు.

బీజేపీ పనైపోయింది: తెలంగాణ రాష్ట్రంలో ఇప్పట్లో బీజేపీ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదని, బీజేపీ పని అయిపోయిందన్నారు. బీజేపీకి ఇప్పుడున్న 8 ఎంపీ సీట్లలో రెండు వస్తే ఎక్కువ అని, 8 మంది ఎమ్మెల్యేలలో ఒక్కరూ గెలువరన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనే అని ధీమావ్యక్తం చేశారు. ఆదిలాబాద్, నిజామాబాద్ లో 40 శాతం సీట్లు మాకే వస్తాయన్నారు. ఎల్ నినోపై హరీశ్ రావు పిచ్చిగా మాట్లాడుతున్నారని దేశమంతా ఈ ప్రభావం ఉందన్నారు. ఎమ్మెల్యేలు గ్రౌండ్ లో యాక్టీవ్ అయ్యారని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వ్యాఖ్యలను తానూ చూశానన్నారు. కేసీఆర్ మేధావి అనుకుంటాం కానీ ఆలోచన లేకుండా అప్పులు చేశారని దుయ్యబట్టారు. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు పొందిన ప్రతి ఒక్కరూ మాకు ఓటు వేస్తారని, ఉచిత కరెంట్, 90 వేల ఉద్యోగాలు ఇచ్చామని వారంతా మావెంటే ఉన్నారన్నారు. ప్రభుత్వాలు వచ్చినా పోయినా పార్టీ పర్మినెంట్ అన్నారు. మాకు పార్టీనే బలం అని గ్రౌండ్‌లో కాంగ్రెస్ బలంగా ఉందన్నారు.

శంకుస్థాపన చేస్తే రాజీనామా: బీజేపీ ఎమ్మెల్యే!

మొదటి పేజీ తరువాయి

ప్రాజెక్టు వల్ల నీటి లభ్యత, మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములు, రైతులకు అందించే పరిహారం, పర్యావరణ అనుమతులకు సంబంధించిన సాంకేతిక అంశాలపై ఇరు రాష్ట్రాల సీఎంలు విస్తృతంగా చర్చించారు.

'శంకుస్థాపన చేస్తే రాజీనామా చేస్తా'..

తెలంగాణ ప్రభుత్వం తుమ్మిడిహెట్టిపై దూకుడు పెంచిన తరుణంలో బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఒక ప్రముఖ టీవీ ఛానల్ డిబెట్లో పాల్గొన్న ఆయన కాంగ్రెస్ వైఖరిని తీవ్రంగా తప్పుపట్టారు. 'తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు అనేది అయ్యేది కాదు.. పొయ్యేది కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తి హడావుడి చేయడం తప్ప అక్కడ ఏమీ లేదు. ఒకవేళ ధైర్యముంటే తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి చూపించాలి.. శంకుస్థాపన చేస్తే నేను నా ఎమ్మెల్యే పదవికి వెంటనే రాజీనామా చేస్తా' అని పైడి రాకేష్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు.

ప్రభుత్వం చేస్తోన్న ఉమ్మడి చర్చలు కేవలం రాజకీయ ప్రచారం కోసమేనని.. ప్రాజెక్టు సాధ్యాసాధ్యాలపై ఆచరణాత్మక స్పష్టత లేదని ఆయన ఆరోపించారు. మహారాష్ట్రతో చర్చల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం ఒకవైపు ప్రభుత్వం మహారాష్ట్రతో సంప్రదింపులను వేగవంతం చేస్తుంటే, మరోవైపు ప్రతిపక్ష ఎమ్మెల్యే రాజీనామా సవాల్ విసరడంతో తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

టోల్ ఛార్జీలపై కేంద్రం బంపర్ ఆఫర్!



న్యూస్ డెస్క్, 27 అక్టోబర్ (ఇది కద నిజం): జాతీయ రహదారులపై నిత్యం ప్రయాణించే వాహనదారులకు కేంద్ర రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ శుభవార్త చెప్పింది. ఫాస్టాగ్ యానువల్ పాస్ విధానంలో కీలక మార్పులు చేస్తూ కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. టోల్ ప్లాజాల సమీపంలో నివసించే స్థానిక ప్రజలకు తక్కువ ధరకే వార్షిక పాస్ అందించేలా కొత్త నిబంధనలను అమల్లోకి తెచ్చింది. ఈ మేరకు జాతీయ రహదారి ఫీజు నిర్ధారణ, సేకరణ నిబంధనలకు సంబంధించి కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ అధికారిక గెజిట్ నోటిఫికేషన్ ను విడుదల చేసింది. ఈ కొత్త నిబంధనలు నవంబర్ 1 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి రానున్నాయి.

లోకల్ పాస్‌లతో వెసులుబాటు..

కమర్షియల్ ప్రయోజనాల కోసం రిజిస్టర్ అయి, ఫాస్టాగ్ కలిగి ఉన్న వాహనాల యజమానులు తమ స్థానిక ప్రాంతాల్లోని టోల్ ప్లాజాల వద్ద రాయితీ పాస్‌లను పొందేందుకు అర్హులు అవుతారు. టోల్ ప్లాజాకు దాదాపు 20 కి.మీ దూరం లోపు నివసించే స్థానిక వాహనదారులకు ఈ నిబంధన వర్తిస్తుంది. టోల్ ప్లాజా ఏదైనా మున్సిపాలిటీ, స్థానిక పట్టణ ప్రాంత పరిధికి బయట ఉంటే, ఏడాదికి రూ.1,500 చెల్లించి స్థానిక పాస్ పొందవచ్చు. ఒకవేళ టోల్ ప్లాజా మున్సిపాలిటీ, స్థానిక పట్టణ ప్రాంత పరిధి లోపల ఉంటే ఏడాదికి రూ.3 వేల ఫీజును నిర్ణయించారు. ఈ రేట్లను ప్రతి సంవత్సరం ఏప్రిల్ 1న కేంద్ర ప్రభుత్వం సవరించే అవకాశం ఉంటుంది. అయితే, ఓపెన్ టోల్ సిస్టమ్ కాకుండా 'క్లోజ్డ్ యూజర్ ఫీ కలెక్షన్ సిస్టమ్' ఉన్న హైవేలు, ఆల్టర్‌నేట్ సర్వీసు రోడ్లు అందుబాటులో ఉన్న మార్గాలకు లోకల్ రాయితీ పాస్‌లు వర్తించవు. ఈ కొత్త మార్పుల ద్వారా టోల్ ప్లాజాల చుట్టూ తిరిగే స్థానిక వాహనదారులకు ప్రయాణ ఖర్చులు భారీగా తగ్గే అవకాశం ఉంది.

ఈ100 వాహనాలకు కేంద్రం అనుమతి!



న్యూస్ డెస్క్, 27 అక్టోబర్ (ఇది కద నిజం): భారతీయ రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ, 100 శాతం స్వచ్ఛమైన ఇథనాల్‌తో (ఈ100) నడిచే ఫ్లెక్స్-ఫ్యూయెల్ వాహనాల వినియోగానికి కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ అధికారికంగా అనుమతినిచ్చింది. కేంద్ర మోటారు వాహనాల నిబంధనలు 1989కి సవరణలు చేస్తూ, వాహనాల తయారీ నిబంధనలలో, ఉద్గార నియమాల్లో మార్పులు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అదనంగా, ఈ మార్పుల పరిధిలోకి వచ్చే తేలికపాటి పెట్రోల్, డీజిల్ వాహనాల బరువు పరిమితిని 3,000 కేజీల నుండి 3,500 కేజీలకు పెంచడం ద్వారా వాణిజ్య, వ్యక్తిగత వాహన విభాగానికి ప్రభుత్వం మరింత వెసులుబాటు కల్పించింది. అయితే, ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న సాధారణ ఈ20 లేదా పెట్రోల్ కారుల్లో నేరుగా ఈ85 లేదా ఈ100 ఇంధనాన్ని వాడలేమని మంత్రిత్వ శాఖ అధికారులు స్పష్టం చేశారు. అధిక ఇథనాల్ శాతాన్ని తట్టుకునేలా ప్రత్యేకంగా డిజైన్ చేసి, సర్టిఫై చేసిన ఫ్లెక్స్-ఫ్యూయల్ ఇంజన్లకు మాత్రమే ఈ ఇంధనం వర్తిస్తుంది. మారుతీ సుజుకి సంస్థ ఇప్పటికే ఈ20 నుండి ఈ100 వరకు ఏ మిశ్రమంతోనైనా నడిచే 'వ్యాగన్ ఆర్ ఫ్లెక్స్ ఫ్యూయల్' మోడల్‌ను విడుదల చేయగా, టయోటా, టాటా మోటార్స్, హ్యుండాయ్ వంటి దిగ్గజ ఆటోమొబైల్ సంస్థలు కూడా భారత మార్కెట్ కోసం ప్రత్యేక ఫ్లెక్స్-ఫ్యూయల్ మోడళ్లను వేగంగా అభివృద్ధి చేస్తున్నాయి.

బీ100 బయోడీజిల్, హైడ్రోజన్-సీఎన్‌జీ దిశగా భారత్

ప్రస్తుతం పశ్చిమాసియాలో చెలరేగుతున్న యుద్ధ వాతావరణం, ముడిచమురు ధరల హెచ్చుతగ్గుల వల్ల ఎదురయ్యే ఇంధన సంక్షోభాల నుండి దేశాన్ని రక్షించుకోవడానికి ఈ ఫ్లెక్స్-ఫ్యూయల్ విధానం అత్యంత కీలకమైనది. భారత కరెంట్ అకౌంట్ లోటుకు (సీఏడీ) ప్రధాన కారణమైన విదేశీ క్రూడాయిల్ దిగుమతి బిల్లును భారీగా తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ85, ఈ100లతో పాటు బీ100 బయోడీజిల్, హైడ్రోజన్-సీఎన్‌జీ వంటి ప్రత్యామ్నాయ ఇంధనాల వినియోగానికి కూడా ఈ చట్టపరమైన మార్పులు మార్గం సుగమం చేయనున్నాయి.

తెలంగాణ సీజేగా తపబ్రత చక్రవర్తి!

మొదటి పేజీ తరువాయి



STATEMENT

The Supreme Court Collegium, in its meeting held on 26th October 2026, has recommended elevation of Judges as Chief Justices of the High Courts, as mentioned below:

Sl. No.	Name of the Judge Mr. Justice	Present High Court	High Court where appointed as Chief Justice
1.	Manash Ranjan Pathak (PHC: Gauhati)	Gujarat	Gujarat
2.	P. Sam Koshy (PHC: Chhattisgarh)	Telangana	Delhi
3.	Tapabrata Chakraborty	Calcutta	Telangana
4.	Sudhir Singh	Patna	Uttarakhand

****

తెలంగాణ, ఢిల్లీ హైకోర్టులకు కొత్త సీజేలు..

ఈ క్రమంలోనే ప్రస్తుతం కలకత్తా హైకోర్టులో న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వహిస్తున్న జస్టిస్ తపబ్రత చక్రవర్తిని తెలంగాణ హైకోర్టు సీజేగా నియమించాలని కొలీజియం సిఫార్సు చేసింది. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా సేవలందిస్తున్న జస్టిస్ పి.సామ్ కోషిని ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ చేస్తూ పదోన్నతిపై పంపాలని నిర్ణయించింది. ఇక గుజరాత్ హైకోర్టులో ప్రస్తుతం న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ మానష్ రంజన్ పాఠక్‌ను అదే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమించాలని సిఫార్సు చేసింది. పాట్నా హైకోర్టులో న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సుధీర్ సింగ్‌ను ఉత్తరాఖండ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి కల్పించాలని కొలీజియం సూచించింది. అయితే, సుప్రీంకోర్టు కొలీజియం చేసిన ఈ సిఫార్సులకు కేంద్ర న్యాయ శాఖ ఆమోదం తెలిపిన అనంతరం, రాష్ట్రపతి భవన్ అధికారిక ఉత్తర్వులు జారీ చేయనుంది.

టీ కాంగ్రెస్‌కు రైల్వే షాక్.. ప్రత్యామ్నాయం రెడీ!



న్యూస్ డెస్క్, 27 అక్టోబర్ (ఇది కద నిజం): 'ఓట్ బచావో - దేశ్ బచావో' నినాదంతో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి నవంబర్ 1న న్యూఢిల్లీలోని రాంలీలా మైదానంలో భారీ నిరసన సభకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా దాదాపు 10 లక్షల మందిని సమీకరించాలని కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకున్నారు. దీంతో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో, ఏఐసీసీఆదేశాల మేరకు రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులను ఢిల్లీకి తరలించేందుకు టీపీసీసీ ఏర్పాట్లు వేగవంతం చేసింది. ఈ క్రమంలో రాష్ట్రం నుంచి కార్యకర్తలను, నేతలను ఢిల్లీకి చేర్చేందుకు వీలుగా 3 ప్రత్యేక రైళ్లను కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థపై రైల్వే శాఖ బిగ్ షాక్ ఇచ్చింది. ప్రత్యేక రైళ్ల కేటాయింపునకు రైల్వే శాఖ అనుమతి నిరాకరించింది. ఓ వైపు పెద్ద సంఖ్యలో శ్రేణులను తరలించేందుకు క్షేత్రస్థాయిలో నాయకులు ఏర్పాట్లు చేస్తున్న తరుణంలో రైల్వే అధికారులు స్పెషల్ ట్రైన్స్ నిరాకరించడంతో జనసమీకరణ ఎలా అనేది సస్పెన్స్ గా మారింది.

100కు పైగా బస్సులు రెడీ:

రైల్వే శాఖ నుంచి ఇబ్బందులు ఎదురైనప్పటికీ ఢిల్లీ సభకు వెళ్లడం ఆగదని కాంగ్రెస్ నాయకులు ఏర్పాట్లు కొనసాగిస్తున్నారు. ఎలాగైనా ఢిల్లీ సభను సక్సెస్ చేయాలని చూస్తున్న టీపీసీసీ ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించి. ఒకవేళ రైళ్లకు ఆఖరి నిమిషం వరకు అనుమతి లభించకపోతే ప్రత్యామ్నాయంగా ప్రత్యేక బస్సుల ద్వారా కార్యకర్తలను ఢిల్లీకి తరలించాలని పీసీసీ నిర్ణయించింది. రైల్వే శాఖ నుంచి స్పష్టత లేకపోవడంతో ఇప్పటికే 100 బస్సులను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ బస్సుల ద్వారా 30వ తేదీనే పార్టీ శ్రేణులను ఢిల్లీకి తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.

ఫారం-6పై ఈసీఐకి సుప్రీం నోటీసులు!

మొదటి పేజీ తరువాయి



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఏకపక్ష నిర్ణయాల ఆరోపణలకు సంబంధించిన పిటిషన్లపైనా ధర్మాసనం విచారణ చేపట్టింది.

ఫారం-6లో ట్యాంపరింగ్ జరిగిందని ఆరోపణలు:

ఫారం-6లో మార్పులు చేసినట్లు ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై సీనియర్ అడ్వకేట్లు మేనకా గురుస్వామి, అభిషేక్ మను సింఘ్వీ తమ వాదనలు వినిపించారు. ఫారం-6లో మార్పులకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చినట్లు ఎన్నికల సంఘం ప్రెస్‌నోట్ విడుదల చేసిందని గురుస్వామి కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. అయితే, కోర్టు అలాంటి అనుమతి ఇవ్వలేదని ఆమె స్పష్టం చేశారు. ఈసీఐ దాఖలు చేసిన అఫిడవిట్‌లో తమ ఆరోపణలకు బలం చేకూర్చే అంశాలు ఉన్నాయని గురుస్వామి పేర్కొన్నారు. ఫారం-6కు జతచేసిన డిక్లరేషన్‌ను ఆన్‌లైన్‌లో ప్రదర్శించిన విధానం వల్ల ఫారంలో మార్పులు చేసినట్లు భావించే అవకాశం ఉందని ఎన్నికల సంఘం అంగీకరించిన విషయాన్ని ప్రస్తావించారు. దీంతో ఈ వ్యవహారాన్ని పరిశీలిస్తామని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఫారం-6లో మార్పులపై ఈసీఐకి నోటీసులు జారీ చేసిన త్రిసభ్య ధర్మాసనం, తదుపరి విచారణను వాయిదా వేసింది.

ఈసీఐ అఫిడవిట్‌పై కౌంటర్‌కు గడువు:

ఎన్నికల సంఘం దాఖలు చేసిన అఫిడవిట్‌పై తమ వాదనలను సమర్పించేందుకు పిటిషనర్ల తరఫు న్యాయవాదులు సమయం కోరారు. రిజాయిండర్ దాఖలు చేయడానికి వారం రోజుల గడువు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన సీజేఐ.. 10 రోజుల సమయం కావాలా అని ప్రశ్నించారు. దీపావళి సెలవుల సమయాన్ని ఉపయోగించుకుని రిజాయిండర్ దాఖలు చేయాలని పిటిషనర్లకు సూచించారు. ఈసీఐ సమాధానంపై తమ వాదనలను సమర్పించిన తర్వాత తదుపరి విచారణ చేపట్టనున్నట్లు ధర్మాసనం స్పష్టం చేసింది. ఎన్నికల సంఘం పనితీరు, ఎస్ఐఆర్ ప్రక్రియలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారన్న ఆరోపణలకు సంబంధించిన పిటిషన్లపైనా సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) నిర్ణయాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌తో పాటు, వివిధ రాజకీయ పార్టీల నేతలు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను కూడా వాయిదా వేసింది. ఈసీఐ నిర్ణయాలు తీసుకున్న విధానం, వాటికి సంబంధించిన సంప్రదింపులు, నిర్ణయాలు ఏకగ్రీవంగా తీసుకున్నారా లేదా అనే అంశాలు కీలకమని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు పేర్కొన్నారు. సంబంధిత ఫైల్ నోటింగ్స్‌ను భద్రపరచాలని కోరారు. వివిధ పిటిషన్లపై తదుపరి విచారణను నవంబర్ 17కు వాయిదా వేసినట్లు సమాచారం. ఫారం-6లో మార్పులపై వచ్చిన ఆరోపణలు, ఎన్నికల సంఘం వివరణ, పిటిషనర్ల ప్రతివాదనల నేపథ్యంలో తదుపరి విచారణ ప్రాధాన్యం సంతరించుకుంది.

ఖైదీల మాస్టర్ ప్లాన్.. జైలు నుంచి జంప్!

మొదటి పేజీ తరువాయి



అది నిజమేనని నమ్మిన జైలు సిబ్బంది ఏమాత్రం ఆలోచించకుండా తలుపులు తీసి లోపలికి వెళ్లారు. అంతే.. లోపల కాపు కాచిన ఖైదీలంతా ఒక్కసారిగా సిబ్బందిపై విరుచుకుపడ్డారు. వారిపై విచక్షణారహితంగా దాడి చేసి, జైలు ప్రాంగణం నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన జైలు సిబ్బందిని హుటాహుటిన చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు.

దిండిగల్ వరకు హై అలర్ట్.. 16 చోట్ల చెక్‌పోస్ట్‌లు

ఖైదీలు జైలు వెనుక ఉన్న దట్టమైన అటవీ ప్రాంతంలోకి పారిపోయి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. దీంతో వెంటనే అప్రమత్తమైన ఉన్నతాధికారులు తేని నుంచి దిండిగల్ వరకు సరిహద్దు ప్రాంతాల్లో తీవ్ర హై అలర్ట్ ప్రకటించారు. ఖైదీలు దాటిపోకుండా దాదాపు 16 కీలక ప్రాంతాల్లో చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేసి రాత్రికి రాత్రే కూంబింగ్ ఆపరేషన్ ప్రారంభించారు. ఇందులో భాగంగా పరారైన 17 మందిలో నలుగురు ఖైదీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని సౌత్ జోన్ ఐజీ విజయేంద్ర బిదారి వెల్లడించారు. అదవుల్లో దాక్కున్న మిగిలిన 13 మంది ఖైదీల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు వేగవంతం చేసినట్లుగా అధికారులు తెలిపారు.

రాహుల్ గాంధీకి సుప్రీం నోటీసులు!



న్యూస్ డెస్క్, 27 అక్టోబర్ (ఇది కద నిజం): అక్టోబర్ 12న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కు వ్యతిరేకంగా 'ఇండియా' కూటమి నేతలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసేందుకు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ సందర్భంలో చోటుచేసుకున్న తోపులాట ఘటన సర్వోన్నత న్యాయ స్థానానికి చేరింది. సుప్రీంకోర్టు ప్రధాన ద్వారం వద్ద విధులు నిర్వహిస్తున్న సమయంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తనను తీవ్రంగా నెట్టివేశారని ఆరోపిస్తూ మూడు నెలల గర్భిణి అయిన మహిళా జర్నలిస్ట్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ సమయంలో తాను 11 వారాల 3 రోజుల గర్భవతినని, తోపులాటలో గేటు వైపు బలంగా పడిపోవడంతో చేతులు నేలకు ఆని తీవ్ర గాయాలయ్యాయని, ఫోన్ పగిలిపోయి మైక్రోఫోన్ ఊడిపోయిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. కడుపు నొప్పితో సర్ గంగారామ్ ఆసుపత్రి ఎమర్జెన్సీ వార్డులో చేరి చికిత్స పొందాల్సి వచ్చిందని వివరించారు. ఈ మేరకు సీనియర్ న్యాయవాది గౌరవ్ భాటియా ఈ పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఎదుట ప్రస్తావించగా, ప్రతివాదులకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.

తాను కేవలం విధి నిర్వహణలో ఉన్నానని, కాంగ్రెస్ శ్రేణుల నినాదాల హోరులో తన ఆర్తనాదాలు ఎవరికీ వినిపించలేదని, కిందపడి చేతులు రక్తసిక్తమైనా ఎవరూ సహాయం చేయలేదని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన జరిగిన అనంతరం తనపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తూ మానసిక క్షోభకు గురిచేశారని తెలిపారు. భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్)లోని సెక్షన్లు 74, 115(2), 125, 131 కింద ఢిల్లీ పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు కాలేదని, వెంటనే రాహుల్ గాంధీ సహా బాధ్యులపై ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశించాలని కోర్టును కోరారు. అలాగే అక్టోబర్ 12 నాటి సీసీటీవీ ఫుటేజ్ భద్రపరచాలని, తన భద్రతకు రక్షణ కల్పించడంతో పాటు క్షమాపణలు, నష్టపరిహారం ఇప్పించాలని ఆమె పిటిషన్‌లో విన్నవించారు.

రెబల్స్ పోటీ చేస్తే చర్యలు తప్పవు

మొదటి పేజీ తరువాయి

పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెంచేందుకు మరిన్ని సంస్కరణలు చేపడతామన్నారు. రైతులకు ప్రభుత్వ ముద్రణతో కూడిన పట్టాదారు పాస్ బుక్కులు అందిస్తున్నామని, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో కేంద్ర పథకాల నిధులను సక్రమంగా వినియోగించలేదని, రాష్ట్రంలోని పలు ప్రాంతాల అభివృద్ధిపై నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. చెత్త పన్ను విధించి, చెత్తను రోడ్లపైనే వదిలేశారని ఆరోపించారు. గత పాలనలో జరిగిన విధ్వంసం రాష్ట్రానికి తీరని నష్టం కలిగించిందని సీఎం వ్యాఖ్యానించారు.

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వైసీపీ వైఖరిని సీఎం చంద్రబాబు విమర్శించారు. ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించినప్పుడల్లా కోర్టుల్లో పిటిషన్లు వేస్తూ ప్రక్రియకు ఆటంకాలు కలిగిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికలు జరగకపోతే స్థానిక సంస్థలకు నిధులు అందడంలో ఇబ్బందులు తలెత్తుతాయని, తద్వారా అభివృద్ధి వెనుకబడే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. కొన్ని ప్రాంతాల్లో అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి ఇబ్బందులు ఎదుర్కొన్నారని, పోలీసు వాహనాల్లో తీసుకెళ్లి నామినేషన్లు వేయించాల్సిన పరిస్థితులు కూడా ఉన్నాయని వ్యాఖ్యానించారు. కుప్పం, పిఠాపురం, పులివెందుల, విశాఖపట్నం వంటి ప్రాంతాల్లో నామినేషన్లు బాగానే దాఖలయ్యాయని సీఎం తెలిపారు. 'వెల్ఫేర్, డెవలప్‌మెంట్, సర్వీస్, గుడ్ గవర్నెన్స్' అనే నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు. పేదల సంక్షేమమే తమ ఆలోచన, తపన అని పేర్కొంటూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. "చెప్పాము.. చేస్తున్నాం.. చేస్తాం" అనేదే తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు.

గత రెండేళ్ల పాలనను, గత ప్రభుత్వ పనితీరును విశ్లేషించి స్థానిక ఎన్నికల్లో ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 2024 ఎన్నికల్లో ప్రజలు కూటమికి వేసిన ఓటు వృథా కాలేదని, రాష్ట్రంలో పెట్టుబడులు పెరగడానికి, అభివృద్ధి కొనసాగడానికి ప్రజల మద్దతు అవసరమని అన్నారు. ఈసారి 2024 కంటే ఎక్కువ మెజారిటీతో కూటమికి మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. స్థానిక ఎన్నికల్లో సీట్ల సర్దుబాటుపై అభ్యర్థులకు త్వరలో స్పష్టత ఇస్తామని తెలిపారు. ఈరోజు సాయంత్రం కల్లా అభ్యర్థులందరికీ ఒక స్పష్టత వస్తుందని పేర్కొన్నారు. కూటమి తరఫున బీ-ఫారం పొందిన వారే పోటీలో ఉండాలని, మిగతా ఆశావహులు అధికారిక అభ్యర్థులకు మద్దతుగా నిలవాలని సూచించారు. పార్టీ నిర్ణయానికి విరుద్ధంగా రెబల్స్ పోటీ చేస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కూటమి పార్టీలన్నీ ఐక్యంగా పనిచేసి స్థానిక సంస్థలను బలోపేతం చేయాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా ముందుకు సాగాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

పులివెందుల సౌండ్.. రాష్ట్రమంతా రీసౌండ్!

మొదటి పేజీ తరువాయి

ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు.

నామినేషన్ కేంద్రాల ఆక్రమణపై తీవ్ర విమర్శలు

గతంలో పోలింగ్ సమయంలో బూత్‌లను రిగ్గింగ్ చేశారనే ఆరోపణలు వినేవాళ్లమని, కానీ నామినేషన్ కేంద్రాలను ఆక్రమించి అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం దారుణమని జగన్ అన్నారు. ఇలాంటి పరిస్థితులు ఆంధ్రప్రదేశ్‌లోనే చోటుచేసుకుంటున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఎటువైపు వెళ్తోందో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలు నిర్వహించే ధైర్యం లేకపోతే ఇలా దౌర్జన్యంగా ఎన్నికల ప్రక్రియను కొనసాగించడం ఎందుకని ప్రశ్నించారు. ఎన్నికల పేరుతో ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీయడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు.

నామినేషన్లకు వెళ్లకుండా అడ్డంకులు.. మహిళల పత్రాలు లాక్కున్నారని ఆరోపణ

నామినేషన్ కేంద్రాలకు వెళ్లే మార్గాల్లో పోలీసులు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారని, ప్రతి 300 మీటర్లకు ఒక తనిఖీ కేంద్రం పెట్టినట్లుగా పరిస్థితి ఉందని జగన్ పేర్కొన్నారు. తన పార్టీకి చెందిన అక్కచెల్లెమ్మలు నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. వారి చేతుల్లోని నామినేషన్ పత్రాలను సైతం లాక్కున్నారని విమర్శించారు. అభ్యర్థులు తమ ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకోకుండా అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇక, పులివెందులలో మొత్తం 40 వార్డులు ఉండగా, కేవలం 20 వార్డులకు మాత్రమే నామినేషన్లు వేయించారని, మిగిలిన 20 వార్డులకు నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని జగన్ ఆరోపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామా లేదా అనే సందేహం కలుగుతోందని వ్యాఖ్యానించారు. అన్ని వర్గాల అభ్యర్థులకు సమాన అవకాశాలు కల్పించాల్సిన ఎన్నికల ప్రక్రియలో ఇలాంటి పరిస్థితులు ఎందుకు ఎదురవుతున్నాయని ప్రశ్నించారు.

కాల్పులు, కేసులపై జగన్ సంచలన ఆరోపణలు

పులివెందులలో ఏకే-47తో 37 రౌండ్ల కాల్పులు జరిపారని, వైఎస్సార్‌సీప

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
బుధవారం 28-10-2026

యాదగిరిగుట్ట కొండపై

ఆంజనేయస్వామికి వైభవంగా ఆకుపూజ



ఇది కద నిజం, యాదాద్రి భువనగిరి: యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో మంగళవారం శ్రీ ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. క్షేత్రపాలకుడైన ఆంజనేయస్వామిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. స్వామివారి విష్ణు పుష్కరిణి ఆవరణలో వెలసియున్న ఆంజనేయ స్వామికి అర్చక బృందం వేదమంత్రోచ్చారణలు, మన్య సూక్త పారాయణము మధ్య విశేష అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామివారిని సింధూరంతో విశేషంగా అలంకరించి, సుగంధ పరిమళాలు వెదజల్లే వివిధ రకాల పూలమాలలతో దివ్యంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా స్వామివారికి నాగవల్లి దలార్చన (ఆకు పూజ) కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ విశేష పూజా కార్యక్రమంలో స్థానిక ప్రజలతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

మహిళా సంఘం భవనాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా: కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం పోసానిపేటలో నూతనంగా నిర్మించిన మహిళా సంఘం భవనాన్ని జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు, డీసీసీ అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ పాల్గొన్నారు. మహిళా సంఘాలకు మెరుగైన వసతులు కల్పించి, వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి తోడ్పడటమే లక్ష్యంగా ఈ భవనం ఉపయోగపడనుంది. కార్యక్రమంలో కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్, ఎస్పీ రాజేష్ చంద్ర, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

బాన్సువాడలో దివ్యాంగులకు సదరం వెరిఫికేషన్

- 53 మంది దివ్యాంగులకు వైద్య పరీక్షలు



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా : బాన్సువాడ ఏరియా ఆసుపత్రిలోని సదరం క్యాంపు కార్యాలయంలో మంగళవారం దివ్యాంగులకు వెరిఫికేషన్ నిర్వహించారు. ఈ శిబిరానికి లోకోమోటర్ వైకల్యం, పక్షవాతం తదితర సమస్యలతో బాధపడుతున్న వారు హాజరయ్యారు. మొత్తం 53 మంది దివ్యాంగులకు వైద్య పరీక్షలు, ధ్రువీకరణ ప్రక్రియ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ప్రవీణ్ కుమార్, సాయిలు, సదరం క్యాంపు సిబ్బంది పీడబ్ల్యూడీ-సీసీ శరబని, రాజేశం, ఆపరేటర్లు వినయ్, సంతోష్ కుమార్, రాజు పాల్గొన్నారు.

ఎల్ నినో పై అప్రమత్తంగా ఉండాలి: చైర్ పర్సన్



ఇది కద నిజం, పరిగి :దేశవ్యాప్తంగా నెలకొన్న ఎల్ నినో కరువు పరిస్థితి పై మున్సిపల్ ప్రజా ప్రతినిధులు అంతా అప్రమత్తంగా ఉండి ప్రణాళిక బద్ధంగా ఎదుర్కోవాలని పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్ తెలిపారు ఈరోజు మున్సిపల్ కార్యాలయంలో ఎల్ నినో పరిస్థితుల పై సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో భూగర్భ జలాలు అడుగంటడం మరియు రానున్న వేసవి కాలంలో త్రాగునీటి కొరత వంటి సమస్యలపై ముందస్తు చర్యలను తీసుకునేందుకు అవసరమైన సలహాలను సూచనలని సభ్యుల నుంచి తీసుకొని అమలు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఈ కార్యక్రమంలో కోరారు కరువు పరిస్థితులపై ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తామని అన్నారు, అధికారులు కూడా అప్రమత్తంగా ఉండి ప్రజలందరికీ సేవలు అందించాలని వాస్తవాలను వివరించి అపోహలను వదంతులను నమ్మకుండా అవగాహన కార్యక్రమాలను కల్పించాలని కోరారు కరువు పరిస్థితులపై అప్రమత్తంగా ఉండి సమిష్టిగా ఎదుర్కునేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లేష్ వైస్ చైర్మన్ హనుమంతు కౌన్సిలర్లు బాలరాజు, అయూబ్,ఎజాస్,చంద్రయ్య, శ్రీనివాస్ రవికుమార్,రవీంద్ర,భాస్కర్ కోఆప్షన్ సభ్యులు ఆంజనేయులు అక్బర్ హుస్సేన్ ఆనంద్ మరియు మున్సిపల్ అధికారులు పాల్గొనడం జరిగింది

యాదగిరిగుట్టలో ప్లెక్సీ ఇనుప స్టాండ్ పడి వాహనదారుడికి తీవ్ర గాయం

- అధికారుల తీరుపై స్థానికుల ఆగ్రహం





ఇది కద నిజం,యాదాద్రి భువనగిరి: యాదగిరిగుట్ట మెయిన్ రోడ్డులోని మున్సిపల్ కార్యాలయం ఎదుట కరెంటు స్తంభానికి కట్టిన ఫ్లెక్సీ బోర్డు ఊడిపడి ఓ వాహనదారుడు తీవ్రంగా గాయపడిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం యాదగిరిగుట్టకు చెందిన బింగి పాండు ఉదయం వేళ తన ద్విచక్ర వాహనంపై షాప్కు వెళ్తుండగా మున్సిపల్ ఆఫీస్ వద్ద విద్యుత్ స్తంభానికి కట్టిన ఇనుప ఫ్లెక్సీ స్టాండ్ ఈదురుగాలులకు ఒక్కసారిగా ఆయనపై పడింది. ఈ ప్రమాదంలో పాండు తలకు తీవ్ర గాయమైంది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే బాధితుడిని ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు బాధితుడి తలకు 8 కుట్లు వేశారని ప్రస్తుతం ఆయన పరిస్థితిపై 24 గంటల పరిశీలన తర్వాతే స్పష్టత ఇస్తామని తెలిపినట్లు బాధితుడు బింగి పాండు పేర్కొన్నారు. అనంతరం, నిబంధనలకు విరుద్ధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రమాదానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితుడు మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. యాదగిరిగుట్టలో పండుగలు, రాజకీయ వేడుకల పేరిట ప్రధాన రహదారిలోని విద్యుత్ స్తంభాలకు నిబంధనలకు విరుద్ధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వీటి వల్ల నిత్యం వాహనదారులు, బాటసారులు ప్రమాదాల బారిన పడుతున్నారని, గతంలో పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోకపోవడం వల్లే ఈ ఘటన జరిగిందని మండిపడ్డారు. గుండ్లపల్లి నుండి రాజగోపురం వరకు ఉన్న మెయిన్ రోడ్డు డివైడర్ స్తంభాలకు ఎలాంటి ఫ్లెక్సీలు కట్టకుండా వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు మున్సిపల్ అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

వెంటనే సీసీ రోడ్ల పనులు ప్రారంభించాలి

- అధికారులకు మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ ఆదేశాలు
- కాలనీవాసుల సమక్షంలో అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పనులు వెంటనే చేపట్టాలని స్పష్టం





ఇది కద నిజం,రామంతాపూర్, హైదరాబాద్, అక్టోబర్ 27: హైదరాబాద్‌లోని రామంతాపూర్ వెంకట సాయి నగర్ కాలనీలో మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ఉప్పల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ అధికారులకు సూచించారు. ఈ మేరకు ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్, సూపరింటెండింగ్ ఇంజనీర్‌లతో కాలనీవాసుల సమక్షంలో ఫోన్ ద్వారా మాట్లాడి, పనులను తక్షణమే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాలనీలో మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా చూడాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతం చేయాలని ఆయన స్పష్టం చేశారు. రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, సంబంధిత అధికారులు పనులను పర్యవేక్షిస్తూ నిర్దేశిత ప్రమాణాల ప్రకారం నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కాలనీలో రోడ్ల అభివృద్ధి పనులు ప్రజల అవసరాలకు అనుగుణంగా త్వరితగతిన పూర్తి కావాలని, ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా తక్షణ చర్యలు చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు. కాలనీవాసుల సమస్యలపై స్పందించి, సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి సీసీ రోడ్ల పనులను వెంటనే ప్రారంభించాలని సూచించడంపై వెంకట సాయి నగర్ కాలనీ అధ్యక్షులు విజయేందర్ రెడ్డి కానీ గౌరవ సభ్యులు టీం సభ్యులు కాలనీ ప్రజలు మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు విజయేందర్ రెడ్డి , బిజెపి మేడ్చల్ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి వల్లపు జగన్ యాదవ్ , బిజెపి సీనియర్ నాయకులు మహేశ్వర్ రెడ్డి ,నరసింహారెడ్డి, కాలనీ గౌరవ సభ్యులు రమేష్ గౌడ్, గోపాల్ యాదవ్ , సర్వ సత్తయ్య యాదవ్, శివ శంకర్ , సంజీవ , బీరప్ప, కమిటీ సభ్యులు ఆర్ గోవింద్, జి అశోక్, సిహెచ్ శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ విద్యాసాగర్, శివకుమార్ , రామకృష్ణ, చలపతిరావు, శెట్టి రమేష్ ,శేఖర్, హరీష్, సిద్ధు గౌడ్, చిటికెల శ్రీనివాస్ , పెద్ద నరసింహ, మహేష్ గౌడ్ ,నరసింహ, గణేష్ ,భానుచందర్ , గొట్టికె శ్రీశైలం, వెంకటేష్ , చారి,కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

నీటి సంరక్షణపై ప్రజలు ప్రత్యేక శ్రద్ధ చూపాలి

- తెలంగాణ రక్షణ సేన పార్టీ రాజేంద్రనగర్ సీనియర్ నాయకుడు నీరుడు సర్వేష్ ముదిరాజ్
- వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ముందస్తు జాగ్రత్తలు అవసరం



ఇది కద నిజం,గండిపేట్ అక్టోబర్ 27: నీరు జీవకోటికి ఆధారం నీరు లేనిదే మనిషి మనుగడ సాధ్యం కాదు అలాంటి విలువైన నీటిని ప్రతి ఒక్కరూ పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతంలో మార్పులు సంభవించే అవకాశం ఉన్న నేపథ్యంలో నీటి సంరక్షణపై ప్రజలు ఇప్పటి నుంచే దృష్టి సారించాలి. నీరు సమృద్ధిగా లభిస్తున్న సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, భవిష్యత్తులో తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలంగాణ రక్షణ సేన పార్టీ రాజేంద్రనగర్ సీనియర్ నాయకుడు నీరుడు సర్వేష్ ముదిరాజ్ సూచించారు.ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో నీటి వృథా ప్రధాన సమస్యగా మారుతోంది. ఇళ్లలో కుళాయిలు తెరిచి వదిలేయడం, పైపులైన్లలో లీకేజీలు ఏర్పడినా వెంటనే మరమ్మతులు చేయించకపోవడం, అవసరానికి మించి నీటిని వినియోగించడం వల్ల విలువైన నీరు వృథా అవుతోంది. చిన్న లీకేజీగా కనిపించినా గంటలు, రోజులు గడిచేకొద్దీ పెద్ద మొత్తంలో నీరు వృథా అవుతుంది. అందువల్ల ఇళ్లలో, వీధుల్లో, వ్యవసాయ ప్రాంతాల్లో ఎక్కడైనా నీటి లీకేజీలు కనిపిస్తే వెంటనే సంబంధిత బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి మరమ్మతులు చేయించాలి. నీటి సరఫరా సమయంలో కుళాయిలను అవసరమైనంతసేపే ఉపయోగించాలి. ట్యాంకులు నిండిన తర్వాత మోటార్లను ఆపివేయడం, వాహనాలు కడగడానికి పైపులతో అధికంగా నీటిని వృథా చేయకుండా బకెట్లను ఉపయోగించడం వంటి చిన్నచిన్న చర్యలు కూడా నీటి పొదుపునకు దోహదపడతాయి.వర్షపు నీటిని సంరక్షించుకోవడం కూడా ఎంతో ముఖ్యమైన విషయం. ఇళ్ల పైకప్పులపై పడే వర్షపు నీటిని పైపుల ద్వారా ఇంకుడు గుంతలకు మళ్లించడం, ఖాళీ ప్రదేశాల్లో వర్షపు నీరు భూమిలోకి ఇంకేలా ఏర్పాట్లు చేయడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించుకోవచ్చు. బావులు, బోరుబావుల్లో భూగర్భ జలాల మట్టాలు మెరుగుపడేందుకు ఇలాంటి చర్యలు ఉపయోగపడతాయి. వర్షం వచ్చినప్పుడు నీరు రోడ్లపైకి వెళ్లి వృథా కాకుండా, సాధ్యమైనంత వరకు భూమిలోకి ఇంకేలా చర్యలు చేపట్టాలి. ప్రతి ఇంటి యజమాని తన పరిధిలో వర్షపు నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి.ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గినా, ఎండల తీవ్రత పెరిగినా నీటి లభ్యతపై ప్రభావం పడే అవకాశం ఉంటుంది. అలాంటి పరిస్థితులు ఎదురైతే వేసవిలో తాగునీటి అవసరాలను తీర్చడం మరింత కష్టమవుతుంది. అందుకే వేసవి కాలం వచ్చే వరకు వేచి చూడకుండా ముందుగానే నీటి వనరులను కాపాడుకోవాలి. బోరుబావుల నుంచి అవసరమైన మేరకే నీటిని వినియోగించాలి. భూగర్భ జలాలపై అధికంగా ఆధారపడకుండా వర్షపు నీటిని ఒడిసిపట్టే విధానాలను ప్రోత్సహించాలి. నీటి వనరులు కలుషితం కాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. తాగునీటిని నిల్వ చేసుకునే పాత్రలను శుభ్రంగా ఉంచడంతో పాటు నీటిని వృథా చేయకుండా కుటుంబ సభ్యులందరూ అలవాటు చేసుకోవాలి.నీటి సంరక్షణ అనేది ఒక్కరి బాధ్యత మాత్రమే కాదు. ప్రతి కుటుంబం, ప్రతి వీధి, ప్రతి ప్రాంత ప్రజలు సమష్టిగా ముందుకు వచ్చినప్పుడే మంచి ఫలితాలు సాధించగలం. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరికీ నీటి విలువను తెలియజేయాలి. నీరు వృథా అవుతున్న చోట్ల వెంటనే స్పందించి, పొదుపు చర్యలను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలి. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన నీటిని అందించాలంటే నేటి నుంచే బాధ్యతాయుతమైన చర్యలు చేపట్టాలి. నీటిని కాపాడుకోవడం అంటే మన భవిష్యత్తును కాపాడుకోవడమేనని తెలంగాణ రక్షణ సేన పార్టీ రాజేంద్రనగర్ సీనియర్ నాయకుడు నీరుడు సర్వేష్ ముదిరాజ్ పేర్కొన్నారు.

రాపూరు పంచాయతీని మాదిగలకు కేటాయించాలి

- ఎమ్మార్పీఎస్ డిమాండ్



నెల్లూరు జిల్లా రాపూరు(ఇది కద నిజం):-నెల్లూరు జిల్లాలోని రాపూరు గ్రామ పంచాయతీ రిజర్వేషన్‌ను మాదిగలకే కేటాయించాలని కోరుతూ రాపూరు మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాపూరు, కలువాయి, సైదాపురం మండలాల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఇన్‌ఛార్జ్ చింతగుంట అంకయ్య మాదిగ మాట్లాడుతూ.. దాదాపు 20 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం రాపూరు మేజర్ పంచాయతీ ఎస్సీ మహిళకు రిజర్వ్ అయిందని తెలిపారు. అయితే స్థానిక అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు తమ స్వార్థ రాజకీయాల కోసం ఈ స్థానాన్ని ఓసీ జనరల్‌గా మార్పించేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని నెల్లూరు జిల్లా ఇన్‌ఛార్జ్ మందా వెంకటేశ్వరరావు మాదిగ ద్వారా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ దృష్టికి తీసుకువెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి నిర్ణయాన్ని సవరించుకోవాలని, మాదిగలకు దక్కాల్సిన న్యాయమైన వాటాను కేటాయించకపోతే మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఉద్యమ కార్యాచరణను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాపూరు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంగళపురి వెంకటేష్ మాదిగ, అధికార ప్రతినిధి బక్క శంకర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ మాదిగ, కోశాధికారి యేసుపోగు పెంచలయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
బుధవారం 28-10-2026

సినిమా న్యూస్

‘సిగ్మా’ ఓటీటీ డేట్ ఫిక్స్!



తమిళనాడు సీఎం దళపతి విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయమైన చిత్రం ‘సిగ్మా’. టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్, ‘జాతి రత్నాలు’ ఫేమ్ ఫరియా అబ్దుల్లా ప్రధాన పాత్రల్లో నటించారు. అయితే ఈ సినిమాపై ప్రకటన వచ్చినప్పటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. పవర్ ఫుల్ యాక్షన్ అండ్ క్రైమ్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మించింది. అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా తమిళం, తెలుగు భాషల్లో గ్రాండ్‌గా థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం, ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. విజయ్ కొడుకు డైరెక్షన్ డెబ్యూ కావడంతో విపరీతమైన బజ్ ఉన్నప్పటికీ, కథ కథనాల్లో బలం లేకపోవడంతో బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో రాణించలేక డిజాస్టర్‌గా మిగిలింది.

థియేటర్లలో సరైన రెస్పాన్స్ రాకపోవడంతో, మేకర్స్ ఈ సినిమాను అనుకున్నదానికంటే ముందే డిజిటల్ స్ట్రీమింగ్‌కు తీసుకువచ్చేస్తున్నారు. థియేటర్లలో విడుదలైన నెల రోజుల్లోపే ‘సిగ్మా’ ఓటీటీ బాట పట్టింది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ దక్కించుకోగా, అక్టోబర్ 30 నుంచి గ్రాండ్‌గా స్ట్రీమింగ్ కాబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఇది అందుబాటులోకి రానుంది.

యూట్యూబ్‌లో ‘భజ గోవిందం’ జోరు!



నటుడిగా, నిర్మాతగా తనకంటూ స్పెషల్ గుర్తింపు సొంతం చేసుకున్న యంగ్ హీరో కిరణ్ అబ్బవరం.. ఇప్పుడు దర్శకుడిగా కొత్త ప్రయాణం స్టార్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆయన నటిస్తు, దర్శకత్వం వహిస్తున్న మూవీ ‘రియాలిటీ’. గ్రామీణ నేపథ్యంలో రాబోతున్న ఈ చిత్రం శరత్ కుమార్, సాయికుమార్ కీలక పాత్రలు పోషిస్తుండగా.. దేవిక భట్ హీరోయిన్. ఈ మూవీ డిసెంబ్ 25న రిలీజ్‌కు వస్తుండగా.. తాజాగా మ్యూజికల్ జర్నీ స్టార్ట్ చేసిన చిత్ర బృందం ఇటీవల ‘భజ గోవిందం’ సాంగ్‌ను రిలీజ్ చేసిన విషయం తెలిసిందే.

‘భజ గోవిందం.. భజ గోవిందం.. బ్రతుకే కోలాహలం!’ అంటూ సాగే ఈ సాంగ్ యూట్యూబ్‌లో ఏకంగా 5 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి సంగీత ప్రియులను ఆకట్టుకుంటూ ట్రెండింగ్‌లో నిలిచింది. ఈ మేరకు ఈ పాటకు దక్కిన ఆదరణకు కృతజ్ఞతలు తెలుపుతూ సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ పోస్ట్ షేర్ చేశాడు కిరణ్ అబ్బవరం. ‘భజగోవిందం’ ప్రతి ఇంటిలోనూ చోటు సంపాదించుకోవడం చాలా సంతోషంగా ఉంది. వచ్చిన స్పందన చూసి ఎంతో పులకించిపోయాను.. మీ అందరికీ ధన్యవాదాలు’ అంటూ ట్వీట్ చేశాడు. కాగా.. వైకోమ్ విజయలక్ష్మి మధుర గాత్రం, సనారే సాహిత్యం, భీమ్స్ సిసిరోలియో సంగీతం ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విడుదలకు ముందే ఈ పాటకు లభిస్తున్న ఆదరణ సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది.

క్రిస్మస్‌కు కింగ్స్ వార్!

బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ నటిస్తున్న ప్రతిష్ఠాత్మక యాక్షన్ చిత్రం ‘కింగ్’ డిసెంబర్ 24న విడుదల కాబోతున్నట్లు ఇప్పటికే మేకర్స్ అఫీషియల్‌గా ప్రకటించారు. కానీ గత కొద్ది రోజులుగా ఈ మూవీ వాయిదా పడుతున్నట్లు వార్తలు వస్తుండగా.. తాజాగా కొత్త పోస్టర్‌తో వాయిదా వార్తలకు చెక్ పెట్టారు మేకర్స్. విడుదల చేసిన పోస్టర్‌లో షారుఖ్ ఖాన్ రఫ్ అండ్ ఇంటెన్స్ లుక్‌లో కనిపిస్తూ సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతున్నారు. ఇక డిసెంబర్ 24న బాక్సాఫీస్ వద్ద సందడి చేయనున్నట్లు మరోసారి కన్ఫర్మ్ చేశారు. ఈ మూవీకి సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తుండగా.. రెడ్ చిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్, మార్‌ఫ్లిక్స్ పిక్చర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

ఇక బాలీవుడ్ కింగ్‌తో పాటు టాలీవుడ్ కింగ్ కూడా అదే డేట్‌కు థియేటర్స్‌లో సందడి చేసేందుకు సిద్ధం అయ్యాడు. టాలీవుడ్ స్టార్ హీరో కింగ్ నాగార్జున మైల్‌స్టోన్ 100 వ చిత్రం ‘కింగ్ 100’. తమిళ దర్శకుడు రా.కార్తీక్ ఈ మూవీతో తెలుగులోకి దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా, టబు, ఐశ్వర్య రాజేష్, సుష్మితా భట్, అశోక్ సెల్వన్, రవీంద్ర విజయ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్, మనం ఎంటర్‌ప్రైజెస్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ మూవీ కూడా ఈ ఏడాది క్రిస్మస్ స్పెషల్‌గా డిసెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. మరి బాక్సాఫీస్ వద్ద ఏ కింగ్.. బ్లాక్ బస్టర్ హిట్ కొడతాడో అని ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ నెలకొంది.



‘పడమటవీధి జానకి’ గా రితికా నాయక్



ఇండస్ట్రీకి వచ్చిన అనతి కాలంలోనే యూత్‌లో ఫుల్ క్రేజ్ తెచ్చుకుంది యంగ్ హీరోయిన్ రితికా నాయక్. ‘మిరాయ్’ చిత్రంతో ‘వైబ్ ఉంది బేబీ’ అంటూ అలరించిన ఈ అమ్మడు ప్రస్తుతం భాషతో సంబంధం లేకుండా వరుస ప్రాజెక్టులు ఓకే చేస్తుంది. ఈ మేరకు ఆమె నటిస్తున్న వరుస చిత్రాల్లో ‘పవర్ పేట’ ఒకటి. దర్శకుడు కృష్ణ చైతన్య తెరకెక్కిస్తున్న ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో సందీప్ కిషల్ హీరోగా నటిస్తున్నాడు. విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి 70mm ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. మణిశర్మ సంగీతం అందిస్తున్నాడు. 1990ల నాటి విజయవాడ రాజకీయాల నేపథ్యంలో సాగే ఈ కథ నుంచి ఇప్పటికే సందీప్ కిషన్ గ్లింప్స్ రిలీజ్ చెయ్యగా.. సేనాపతి రవి అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించి ఆకట్టుకున్నాడు. అయితే.. తాజాగా రితికా నాయక్ బర్త్‌డే కావడంతో.. ఆమెకు పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలుపుతూ స్పెషల్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. రితికాను ‘పడమటవీధి జానకి’గా పరిచయం చేశారు. ఇందులో లావణ్యం, ఆకర్షణ, మంత్రముగ్ధులను చేసే అందం చూసేందుకు సిద్ధంగా ఉండండి అంటూ రిలీజ్ చేసిన ఈ గ్లింప్స్ నెట్టింట వైరల్ అవుతూ ఆకట్టుకుంటోంది.

‘మణికంద’ ఫస్ట్ లుక్ రిలీజ్!

టాలీవుడ్ ప్రముఖ సీనియర్ దర్శకుడు కోదండరామిరెడ్డి తనయుడిగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన వైభవ్ రెడ్డి.. తన వైవిధ్యమైన నటనతో నటుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తెలుగుతో పాటు తమిళంలోనూ పలు విజయవంతమైన సినిమాలు చేస్తూ అలరిస్తున్నారు. ఇక తాజాగా వైభవ్ రెడ్డి హీరోగా నటిస్తున్న సరికొత్త తమిళ చిత్రం ‘మణికంద’. మలయాళంలో బ్లాక్ బస్టర్ హిట్ సాధించిన ‘మాళికాపురం’ మూవీ ఫేమ్ దర్శకుడు విష్ణు శశి శంకర్ ఈ ఆధ్యాత్మిక చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. టాప్ డైరెక్టర్ వెంకట్ ప్రభు ఈ సినిమాకు క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తుండగా, తంత్ర ఫిల్మ్స్ ప్రొడక్షన్స్, జేకే శరవనన రాజ్‌రామ్ ప్రజెంట్స్ బ్యానర్స్‌పై దీనిని నిర్మిస్తున్నారు.

హిందూ దైవమైన అయ్యప్ప స్వామి భక్తి, ఆధ్యాత్మికత, మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ నేపథ్యంలో ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి.. తాజాగా, హీరో వైభవ్ రెడ్డి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో అయ్యప్ప స్వామి విగ్రహంతో పాటు వైభవ్ మెడలో రుద్రాక్షలు ధరించి, చేతులకు కూడా కట్టుకుని పవర్ ఫుల్ మాస్ అవతార్‌లో కనిపిస్తూ విశేషంగా ఆకట్టుకుంటున్నారు. పాన్ ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో నవంబర్ లేదా డిసెంబర్ నెలల్లో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు స్పష్టం చేశారు. ఆధ్యాత్మిక బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రం వైభవ్ కెరీర్‌కు మైలురాయిగా నిలుస్తుందని టాక్.



‘ధర్మన్’లో ‘జైలర్ 2’ మూర్తి!



సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రధాన పాత్రలో నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం ‘ధర్మన్’. టాలీవుడ్ ఎనర్జిటిక్ హీరో రామ్ పోతినేని, రాశి ఖన్నా కాంబినేషన్‌లో కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. అశ్విన్ మారిముత్తు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై అటు కోలీవుడ్, ఇటు టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. కాగా, ఈ చిత్రానికి సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త ప్రస్తుతం సినీ వర్గాల్లో వైరల్ అవుతోంది.

ఇటీవల బ్లాక్‌బస్టర్ విజయం సాధించిన ‘జైలర్ 2’ చిత్రంలో ‘మూర్తి’ పాత్రతో విశేష ప్రేక్షకాదరణ పొందిన నటుడు నమో నారాయణను, ఈ ‘ధర్మన్’ మూవీలో ఒక ముఖ్యమైన చిన్న పాత్ర కోసం చిత్ర యూనిట్ పరిశీలించిందట. వాస్తవానికి దర్శకుడు ఈ రోల్ కోసం వేరే నటుడిని అనుకున్నప్పటికీ.. ఆ పాత్రకు ‘జైలర్ 2’ ఫేమ్ నమో నారాయణ (మూర్తి) అయితేనే సరిగ్గా సరిపోతాడని, ఆయనైతేనే ఆ సన్నివేశానికి తగిన హైప్ వస్తుందని స్వయంగా సూపర్ స్టార్ రజినీకాంత్ సలహా ఇచ్చారట. తలైవర్ సూచన మేరకు దర్శకుడు వెంటనే ఆ పాత్ర కోసం ఆయనను ఖరారు చేసినట్లు సమాచారం. ఇలా కేవలం ప్రధాన తారాగణమే కాకుండా, చిన్న పాత్రల ఎంపికలోనూ రజినీకాంత్ ప్రత్యేక శ్రద్ధ పెట్టడం విశేషంగా మారింది. స్టార్స్ కాంబినేషన్‌తో పాటు ఇలాంటి పర్ఫెక్ట్ కాస్టింగ్ అప్‌డేట్స్ వస్తుండటంతో ‘ధర్మన్’ సినిమాపై అంచనాలు రోజురోజుకీ అంతకంతకూ పెరుగుతున్నాయి.